ప్రకాశం జిల్లా తేది:11.04.2024

ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ కు అనుగుణంగా పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలి: స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ శ్రీ దీపక్ మిశ్రా ఐపీఎస్ (రిటైర్డ్) గారు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒంగోలుకు విచ్చేసిన స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ శ్రీ దీపక్ మిశ్రా ఐపీఎస్ (రిటైర్డ్) గారిని ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఐఏఎస్ గారు మరియు జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఐపియస్ గారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. స్పెషల్ పోలీస్ అబ్జర్వర్, వెంట అడిషనల్ డిజిపి (లా&ఓ) శ్రీ శంఖబ్రత బాగ్చీ ఐపీఎస్ గారు, గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఐపీఎస్ గారు ఉన్నారు.

ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గాల పోలీస్ నోడల్ అధికారులు మరియు పోలీస్ అధికారులతో స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ గారు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా యొక్క నైసర్గిక మరియు భౌగోళిక విస్తీర్ణం, సరిహద్దులు అసెంబ్లీ/పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ స్టేషన్ లు, ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు విధులు గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా ఎస్పీ గారు వివరించారు.

స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ గారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్ లైన్స్ కు అనుగుణంగా అప్రమత్తత, పారదర్శకత, నిష్పక్షపాతంతో ఎన్నికల విధులు నిర్వహించాలని, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదైన ఎన్నికల్లో ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాల్సిందిగా ఆకాంక్షించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే ఎన్నికల్లో EVMల రవాణా, భద్రతా విషయాలు, సిబ్బందికి సదుపాయాలు మరియు ఇతర విషయాలపై కూడా అధికారులకు పలు సూచనలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్ గోపాలకృష్ణ ఐఏఎస్, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ASP (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ ASP అశోక్ బాబు, డిఎస్పీలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, Ch. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎలక్షన్ సెల్ సీఐ వి. సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.





POLICE

